# తాగునీటి గోస తీర్చింది కేసీఆర్

- కారు గుర్తుకు ఓటేసి గులాబీ పార్టీనే ఆశీర్వదిద్దాం
- ఇంటింటి ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



నాగిరెడ్డిగూడతండాలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు



మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ శ్రేణులు

కడ్తాల్, నవంబర్ 22: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్ అన్నారు. మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు న్యామతాపూర్, నాగిరెడ్డిగూడ తండాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలతోపాటు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలబడిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన పథకాలతో సబ్బండవర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి తాగునీరందించి అవస్థలు తీర్చిన సీఎం కేసీఆర్‌ను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, కారు గుర్తుకు ఓటేసి గులాబీ పార్టీనే ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చిన బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించి, కారు గుర్తుకు ఓటు వేసి జైపాల్‌యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, సులోచన, ఎంపీటీసీ గోపాల్, ఉప సర్పంచ్ రామకృష్ణ, గణేశ్, బీఆర్‌ఎస్, రైతుబంధు సమితి అధ్యక్షుడు వెంకటేశ్, నర్సింహ, వార్డు సభ్యులు గణేశ్‌గౌడ్, రామచంద్రయ్య, నాయకులు చెన్నయ్య, గంప శ్రీను, జమీర్, లాయక్‌అలీ, కృష్ణయ్య, జంగయ్య, నాగార్జున్, భిక్షపతి, చెన్నయ్య, యాదయ్య, రాజు, పాండు, రవి, సురేశ్, బాబులు, శ్రీను, రాజశేఖర్, ప్రశాంత్, శ్రీకాంత్, అంజి, జంగయ్య, మల్లేశ్, మోతీలాల్, రాగ్యా, పూర్యా, పత్యా, చందు పాల్గొన్నారు.

## రైతులపై విషం కక్కుతున్న
# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి



వెల్దండలో మాట్లాడుతున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, నవంబర్ 22: రైతులపై విషం కక్కుతున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్‌ఎస్ స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులకు ధరణి కావాలో కాంగ్రెస్ కావాలో అలోచించుకోవాలన్నారు. రైతాంగానికి 24 గంటల కరెంట్ కావాలో... 3 గంటల కరెంట్ ఇస్తానన్న కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. పంపు సెట్లకు 3గంటల కరెంట్ సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతాంగంపై విషం కక్కుతున్నాడని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను గమనిస్తున్నారని, జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు. కర్ణాటక ప్రజలకు మోసగించినట్లు తెలంగాణ ప్రజలను మోసగించేందుకు కాంగ్రెస్ 6 గ్యారెంటీల డ్రామాలు అడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదని, మరి 6 గ్యారెంటీలు ఎక్కడి నుంచి ఇస్తారో ప్రజలు అడగాలని కోరారు. తెలంగాణ ప్రజలు అమాయకులు కారని కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసి, దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, సర్పంచ్ భక్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, నాగయ్యగౌడ్, లక్పతి, మీసాల రాజు ఉన్నారు.

# తెలంగాణ వచ్చాకే చెరువులకు నీళ్లు

- సీఎం కేసీఆర్ హయాంలోనే సబ్బండ వర్గాలకు న్యాయం
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్



వెంకటాపూర్‌లో ప్రచారంలో మాట్లాడుతున్న ఉప్పల వెంకటేశ్

ఆమనగల్లు, నవంబర్ 22 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తే సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని , నేడు ప్రతి ఊరి చెరువులకు నీళ్లు పారించిన ఘనత ముఖ్యమంత్రిదే అని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పీటీసీ ఉప్పలవెంకటేశ్ అన్నారు. బుధవారం తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్‌లో ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్ప డ్డ తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు రహమాన్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌యాదవ్, నాయకులు సత్యం, యాదగిరి, కృష్ణయ్య, మల్లేశ్, నర్సింహ, వెంకటేశ్, పాండు, జంగయ్య, పర్వతాలు, కుమార్, యాదయ్య, శంకర్, కృష్ణ, పరమేశ్, సత్తయ్య, శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, రాజు, కిరణ్, పాండు, అంజయ్య, రామస్వామి, మల్లే శ్, శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి, నవంబర్ 22: అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన చిన్న బాల్ లక్ష్మయ్య కుటుంబాన్ని బుధవారం కల్వకుర్తి బీఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ పరామర్శించారు. చారకొండ మండలం చంద్రాయన్‌పల్లికి చెందిన బాల్ లక్ష్మయ్య చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను కల్వకుర్తి పట్టణానికి పిలిపించారు. ఎడ్మ కిష్టారెడ్డి ఫౌండేషన్ నుంచి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, గోపాల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ అభ్యర్థినే గెలిపించుకుందాం



తర్నికల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కల్వకుర్తిరూరల్, నవంబర్ 22: కల్వకుర్తి అభివృద్ధికి నిత్యం తపించే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మండల కోఆప్షన్ రుక్నుద్దీన్, తర్నికల్ గ్రామ రైతు సమన్వయ సమితి కన్వీనర్ సురేశ్‌గౌడ్ అన్నారు. బుధవారం కల్వకుర్తి మండలం తర్నికల్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపిద్దాం



ఎంజీకాలనీ తండాలో ప్రచారం చేస్తున్న తండా సర్పంచ్ శంకర్‌నాయక్

వెల్దండ, నవంబర్ 22: బీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఎంజీ కాలనీ సర్పంచ్ శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అజిలాపూర్, అంతిరెడ్డిపల్లి, కొట్ర, చౌదర్‌పల్లి, రాచూర్ తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా బుధవారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ పార్టీ ప్రచార కరపత్రాలు పంచి పెట్టారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఎంజీకాలనీతండాలో బీఆర్‌ఎస్ నాయకుడు తానేశ్‌యాదవ్‌తో కలిసి గ్రామ సర్పంచ్ శంకర్ నాయక్ , వ్యవసాయ పొలాల వద్ద రైతులను కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ ఎంపీటీసీ నిరంజన్, ఆనంద్, శంకర్, ప్రభాకర్, కృపానందం, రాము, అర్జున్, శేఖర్, రవి, బాలరాజు, చంద్రశేఖర్, వెంకటయ్య, ప్రసాద్, ఈదులపల్లి శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లయ్య, బాలకృష్ణ, సాయిలు, మట్ట పర్వతాలుగౌడ్ పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిక**

వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్‌ఎస్ నాయకుడు వెంకటయ్య గౌడ్ సమక్షంలో వివిధ పార్టీల నాయకులు వంద మంది బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారిలో శ్రీనివాస్ రాథోడ్, లోకిలాల్, దేవునాయక్, రవినాయక్, రవి, శంకర్‌నాయక్, పెంట్యానాయక్, శ్రీనునాయక్, శ్రీకాంత్, చత్రు, రాజు నాయక్, శివ, గోపినాయక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో రాజు, లచ్చిరాం, శివలాల్, శివ తదితరులు ఉన్నారు.

## గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

ఆమనగల్లు, నవంబర్ 22: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గెలుపు కోసం ప్రతి బీఆర్‌ఎస్ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. ఆమనగల్లు మండలంలోని 13 పంచాయతీలు, ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో జోరుగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారంచేశారు. కౌన్సిలర్ కమఠం రాధమ్మ, సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, గుత్తి బాలస్వామి, కమఠం వెంకటయ్య, జహంగీర్, వంకేశ్వరం భీమయ్య, జయరాం, జంతుక అల్లాజీ, ఎనుమల్ల రమేశ్, తోట కృష్ణ, బీఆర్‌ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు కొమ్ము ప్రసాద్, డేరంగుల వెంకటేశ్, రమేశ్‌నాయక్, గణేశ్ నాయక్, గుజ్జరి గోపి, ఎడవల్లి రమేశ్, మైసయ్య పాల్గొన్నారు.

## జైపాలన్నను గెలిపించుకుందాం

కల్వకుర్తి, నవంబర్ 22: బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాలన్నను మరోసారి గెలిపించుకుని అభివృద్ధిలో పాలు పంచుకుందామని చెబుతూ బుధవారం కల్వకుర్తి మండలంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.